# న్యాయ మరియు కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

# (MINISTRYOF LAW, JUSTICE AND COMPANY AFFAIRS)

శాసన విభాగము **(Legislative Department)**

న్యూ ఢిల్లీ , తేది 30th డిసెంబర్; 1999/Pausa 9, 1921 (Saka)

ఈ క్రింది తెలిపిన పార్లమెంట్ చేసిన చట్టం భారత రాష్ట్రపతి ఆమోదంతో 30వ తేది డిసెంబర్,1999న సాధారణ సమాచారం నిమిత్తం ప్రచురించడం జరిగింది:

1999 చట్టం మేరకు బహుళ మానసిక వైకల్యాలు , బుద్ధిమాంద్యత వున్న మానసిక వికలాంగుల జాతీయ సంక్షేమ ట్రస్టు

నెంబరు .44 of 1999

[30th డిసెంబర్; 1999] న ఏర్పాటు అయిన చట్టం బహుళ మానసిక వైకల్యాలు , బుద్ధిమాంద్యత వున్న మానసిక వికలాంగుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఓ సంస్థను ఏర్పాటు చేసే వీలు కల్పించింది.

వారికి సంబంధించిన సంఘటనలు మరియు ఇతర విషయాలకు సంబంధించి ఇది పని చేస్తుంది

పార్లమెంటు ద్వారా ఆమోదించబడిన పదిహైను సంవత్సరాల సర్వ స్వతంత్ర భారతదేశం ఈ విధంగా నడుస్తుంది :-

## అధ్యాయము I

## పరిచయము

### చిన్న పేర్లు వాటి విశదీకరణ

1. 1. ఈ చట్టాన్ని నేషనల్ ట్రస్టు ఫర్ ది వెల్ఫేర్ ఆఫ్ పర్సన్స్ విత్ అస్టిమ్, సెరంబ్రల్ పాల్సీ మెంటల్ రీహాబిలిటేషన్ అండ్ రిట్రాడ్రేషన్ అండ్ మల్టీపుల్ డిసబులిటీస్ యాక్ట్ (జాతీయ బుద్ధిమాంద్యుల సంక్షేమ , పునరావాస మరియు బహుళ వికలాంగత్వ చట్టం 1999),1999.అని పిలుస్తారు.

2 ఈ చట్టంలో , వేరే సందర్భాలలో అవసరమయితే తప్పించి – నిర్వచనములు ఈ క్రింది విధంగా ఉంటుంది.

2. ఈ చట్టం జమ్ము, కాశ్మీర్ మినహాయించి భారతదేశమంతటా ఇది వర్తిస్తుంది

(a) ఆటిజమ్ ( autism) అనగా ఒక వ్యక్తికి ప్రాథమికంగా ఉండవలసినంత కూడా జీవన నైపుణ్యాలు సమాచారం మరియు సామాజిక సామర్ధ్యాలు లేనటువంటి స్థితి లోఉండడము. చేసినదే మళ్ళీ చేసే ఆచారాత్మక ప్రవర్తన కలిగి ఉన్న వారు.

(b) "బోర్డు" (Board) అనగా ట్రస్టు చట్టం సెక్షన్ 3 ప్రకారం పాలకవర్గ సభ్యులుగా ట్రస్టు లోఉన్నవారు;

(c) "సెలబ్రల్ ఫాల్సీ" (cerebral palsy) అనగా వ్యక్తి లోని వివిధ రకాల ఎదుగుదలలేని స్థితి. వీటి లక్షణాలు ఏమిటంటే అసాధారణ చలనరహిత మరియు మెదడు తిరస్కార స్థితి లేదా చిన్న వయస్సులోనే ఏదైనా గాయం వలన జన్మతః లేదా గర్భంలో ఎదుగుతున్నప్పుడు గాని ఏర్పడిఉన్న స్థితి .

(d) "చైర్ పర్సన్ " (Chairperson) అనగా సెక్షన్ 3 ను అనుసరించి క్లాజ్ (a) ఉప సెక్షన్(4) మేరకు పాలకవర్గం ద్వారా నియమితులయిన అధ్యక్షులు

(e) "ముఖ్య కార్య నిర్వహణాధికారి " (Chief Executive Officer) అనగా సెక్షన్ 8 ప్రకారం లోనీ ఉప సెక్షన్(1) మేరకు నియమితులైన ముఖ్య కార్యనిర్వహణాధికారి

(f) "మెంబర్ " (Member) అనగా చైర్ పర్సన్ తో సహ పాలకవర్గంలోని సభ్యుడు లేదా సభ్యురాలు

(g) "మానసిక మాంద్యం" (Mental Retardation) అనగా పూర్తిగా మానసికంగా ఎదగని స్థితిలో ఉన్న వ్యక్తి , ఈ క్రింది ప్రత్యేక లక్షణాలు కలిగిన సాధారణం కన్నా తక్కువ తెలివి తేటలు ఉన్నవారు;

(h)"బహుళ వికలాంగత్వం" (Multiple Disabilities) అనగా వికలాంగుల 1995 చట్టం (సమాన అవకాశాలు మరియు హక్కుల పరిరక్షణ) మేరకు అది సెక్షన్ 2 లోని క్లాజ్ (i) ప్రకారం నిర్వచింపబడిన రెండు అంతకన్నా ఎక్కువగా అంగ వైకల్యం కలవారు (1 of 1996);

(i) " ప్రకటన లేదా నోటిఫికేషన్ (notification)" అనగా అధికారికంగా ప్రభుత్వం ప్రచురించిన ప్రకటన;

(j) " వికలాంగం తో ఉన్న వ్యక్తులు" (persons with disability) అనగా ఏ వ్యక్తి అయితే

మానసికంగా, మెదడు సక్రమంగా ఎదగని స్థితిలో ఉన్నారో వారు, అంతేగాక రెండు లేదా అంతకన్నా ఎక్కువ బహుళ అంగవైకల్యపు సమస్యలతో భాధపడుతున్న వారు ;

(k) "ఆజ్ఞాపించు" (prescribed) అనగా ఈచట్టం ప్రకారం ఆదేశించిన నియమాలు;

(I) "వృత్తి నిపుణులు" (professional) అనగా వికలాంగుల సంక్షేమానికి సహకరించే విధంగా  ఆయా రంగంలో ప్రత్యేక నిపుణత కలిగి ఉండి;

(m) "నమోదు అయిన సంస్థ" (registered organization) అనగా వికలాంగులకు చెందిన సంఘాలు మరియు సంస్థలు లేదా వారి తల్లిదండ్రులతో ఏర్పడిన సంస్థలు లేదా స్వచ్ఛంద సంస్థలు , అంతేగాక కొన్ని సందర్భాలలో సెక్షన్ 12 ప్రకారం నమోదు అయినవి ;

(n) " నియంత్రణ" (regulations) అనగా ఈ చట్టం ప్రకారం పాలక వర్గం రూపొందించిన నియంత్రణా నియమావళి;

(o) " తీవ్ర వికలాంగత్వం" (severe disability) అనగా 80 శాతం పైబడిన వికలాంగత్వ మరియు రెండు అంతకన్నా మించి బహుళ వికలాంగత్వం ఉన్న వారు;

(p) " టస్టు" (Trust) అనగా సెక్షన్ 3 లోని ఉప సెక్షన్ (1)  మేరకు జాతీయ మానసిక, బుద్ధిమాంద్య , బహుళ వికలాంగుల సంక్షేమ ట్రస్టు ( National Trust for the Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disability)

## అధ్యాయము II

## జాతీయ బహుళ మానసిక వైకల్యాలు , బుద్ధిమాంద్యత వున్న మానసిక వికలాంగుల సంక్షేమ ట్రస్టు

### 3. జాతీయ బహుళ మానసిక వైకల్యాలు , బుద్ధిమాంద్యత వున్న మానసిక వికలాంగుల మొదలగువారి సంక్షేమ ట్రస్టు ఏర్పాటు గురించి -

(1)  ఈ చట్టం కేంద్ర ప్రభుత్వం ప్రకటన ద్వారా పై తెలిపిన తేది నుండి అమలులోకి వచ్చింది. చట్టంలో పేర్కొన్న కారణాల మేరకు జాతీయ  బహుళ మానసిక వైకల్యాలు , బుద్ధిమాంద్యత వున్న మానసిక వికలాంగుల మొదలగువారి సంక్షేమ ట్రస్టు సంస్థను (బాడీ కార్పోరేట్) ఏర్పాటు చేసింది.  ఈ సంస్థ శాశ్వతపద్ధతిలో  ఉండే విధంగా ఏర్పాటు అయింది. దీనికి సంబంధించి సాదారణ సీలు, చట్టం కల్పించిన మేరకు

అధికారం ఇవ్వబడింది. దీంతో స్థిర, చర ఆస్తుల సేకరణ మరియు అమ్మకాలు, సంస్థ పేరుతో ఒప్పందాలు, కోర్టులో దావాలు వేయడం, దావాకు గురికావడం అనే రకంగా ఈ సంస్థకు సరైన బాడీ కార్పేరేట్ గా గుర్తించడం జరిగింది.

(2) ఈ సంస్థకు సంబంధించి సాదారణ పరిపాలన, మార్గదర్శకత్వం, వ్యవహారములను పాలకవర్గం కలిగి ఉంటుంది. పాలకవర్గం తన చట్టం కల్పించిన మేరకు అన్ని వ్యవహారములపై సంపూర్ణ అధికారములు కలిగి ఉంటుంది

(3) ఈ ట్రస్టు ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ లో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతితో ట్రస్టు పాలకవర్గం మరిన్ని కార్యాలయాలు దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయ వచ్చు.

( 4) పాలకవర్గంలో ఈ క్రింది విధంగా ఏర్పాటై ఉంటుంది

(a) బహుళ మానసిక వైకల్యాలు , బుద్ధిమాంద్యత వున్న మానసిక వికలాంగుల సంక్షేమ రంగానికి సంబంధించిన అనుభవం మరియు నిపుణత్వం కలిగిన వారిలో ఒకరిని కేంద్ర ప్రభుత్వం చైర్పపర్సన్ గా నియమిస్తుంది.

(b) తొమ్మిది మందిని పాలకవర్గ సభ్యులుగా నమోదయిన సంస్థలనుండి నిబంధనలమేరకు నియమిస్తారు. అందులో ముగ్గురు స్వచ్ఛంద సంస్థల నుండి లేదా బుద్ది మాంద్యం ఉన్న పిల్లల తల్లి దండ్రుల సంఘాల నుండి , వికలాంగుల సంఘాల నుండి ఎంపిక చేస్తారు.
కేంద్ర ప్రభుత్వం వీరి నియామకాన్ని చట్టంలోని క్లాజు మేరకు తొలిసారి నామినేషన్ పద్దతిలో చేస్తుంది.

(c) భారత ప్రభుత్వంలోని సంయుక్త కార్యదర్శి స్థాయికి తక్కువ కాకుండా ఉన్నటువంటి ఎనిమిది మంది ని కేంద్ర ప్రభుత్వం నామినేషన్ పద్ధతిన నియమిస్తుంది. వీరు వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన ప్రతినిధులుగా ఉంటారు. లేక విభాగాలకు సంబంధించి ఉంటారు. ముఖ్యంగా సామాజిక న్యాయం మరియు సాధికారత విభాగం, మహిళా శిశు సంక్షేమ విభాగం, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ విభాగం,ఆర్థిక, కార్మిక, విద్య. పట్టణ వ్యవహారాలు మరియు ఉపాధి, గ్రామీణ ఉపాధి, పేదరిక నిర్మూలన, సభ్యులు , ఎక్స్ ఆపిషియోగా ఉంటారు.

(d) సేవా కార్యక్రమాలు చేస్తున్న వర్తక, వ్యాపార మరియు పరిశ్రమల సంఘాల తరపున ముగ్గురిని నామినేట్ పద్ధతిలో పాలకవర్గం నియమిస్తుంది.

(e) ముఖ్య కార్యదర్శిగా నియమితులైన కేంద్ర ప్రభుత్వంలో సంయుక్త కార్యదర్శి స్థాయి అధికారి పాలక వర్గానికి కార్యదర్శిగా ,ఎక్స్ అపిషియో గా వ్యవహరిస్తారు.

(5) అదే విధంగా పాలకవర్గం ట్రస్టు ఉద్దేశాలను, నియమ నిబంధనలను అనుసరించి వాటిని సాధించడానికి గాను ఎవరితోనైనా కలసి పనిచేయవచ్చు. అలాగే ఎవరి సహాయ సహకారాలైనా తీసుకోవచ్చు. లేదా ఆ సలహాలు సంస్థ అనుకున్న ఉద్దేశాలకు అనుగుణంగా ఉండాలి.

అలాంటి వ్యక్తి కి సంస్థ ఉద్దేశాలకు అనుగుణంగా చర్చలలో పాల్గొని పాలు పంచుకునే హక్కు ఉంటుంది .అయితే పాలక వర్గ సమావేశాలలో జరుగు ఓటింగ్ లో పాల్గొనే వీలు లేదు. అదే విధంగా వీరు పాలక వర్గంలో ఏకారణం చేతనయినా సభ్యులు కాజాలరు

ట్రస్టుతోకలసి పనిచేసే వ్యక్తులు గరిష్టంగా ఎనిమిది మందికి మించకుండా ఉండాలి. వీలయినంతవరకు ఇలాంటి వారిని నమోదయిన సంస్థలకు చెందిన వారు లేదా వృత్తి నిపుణులైన వారై ఉండాలి.

4. పాలకవర్గం సమావేశం , చైర్ పర్సన్ మరియు సభ్యుల పదవీ కాలాలు మొదలగునవి
**(Term of office of Chairperson and Members, meeting of Board, etc. -)**

(1) పాలకవర్గంలోని చైర్ పర్సన్ లేదా సభ్యులు నియమించిన తేది నుండి మూడేండ్ల కాలం పాటు పదవీ కాలం కలిగి ఉంటారు. లేక పోతే అతని తర్వాత వారు నియమితులైయ్యేంత వరకు గరిష్టంగా ఏదైతే అది వర్తిస్తుంది.

అయితే 65 సంవత్సరాల పైబడి ఉంటే వారు చైర్ పర్సన్ లేదా సభ్యులైనా సరే పదవీ కొనసాగకూడదు.

(2) చైర్ పర్సన్ లేదా సభ్యుల సేవల నియమాలు రూపొందించవలసి ఉంది.

(3) పాలకవర్గంలో సాధారణ ఖాళీ ఏర్పడితే దానిని సెక్షన్ 3 ప్రకారం నియమితులయ్యే వ్యక్తి తాను ఎవరి స్థానంలో ఎంపికవుతున్నాడో ఆవ్యక్తికి మిగిలిన పదవీ కాలం వరకే కొనసాగే వీలు ఉంటుంది.

(4) పాలక వర్గంలోని చైర్ పర్సన్ లేదా సభ్యులుగా ఎవరినయినా నియమించే ముందు అతను లేదా ఆమె ఎలాంటి ఆర్థిక మరియు ఇతర లబ్ధి ఆశించి ఈ పదవిలోకి రావడం లేదని , అలాంటి సభ్యుల వల్ల సంస్థకు ఎలాంటి నష్టం ఉండదని కేంద్ర ప్రభుత్వం విశ్వసించాలి.

(5) పాలక వర్గం సభ్యుడు ఎవరైనా పదవీ కాలంలో ఉన్నప్పుడు ఎలాంటి లబ్దిదారుడుగా ఉండకూడదు.

(6) పాలకవర్గ సమావేశాలు ప్రతి మూడునెలలకు ఒకసారి జరగాలి. సమావేశ స్థలం మరియు సమయం నియమాల మేరకు పాలక వర్గం నిర్ణయిస్తుంది. ఈ సమావేశాలలో ట్రస్టులో జరిగిన లావాదేవీలు పద్ధతి ప్రకారం జరిగాయా లేవా అని పాలకవర్గం పరిశీలించవచ్చు.

(7) పాలకవర్గ సమావేశాలకు చైర్ పర్సన్ ఏదైనా కారణాల వల్ల హాజరు కాలేని సంధర్బంలో సభ్యులు తమలోనే ఒకరిని ఆ సమావేశం నిర్వహణకు అధ్యక్షులుగా ఎన్నుకోవచ్చు.

(8) పాలకవర్గ సమావేశాలకు ముందే వచ్చే పలు రకాలు ప్రశ్నలపై తీర్మానం తీసుకోవాలంటే హాజరైన సభ్యులకు ఓటింగు నిర్వహించి మెజారిటీ ప్రకారం నిర్ణయాలు తీసుకుంటారు. ఒకవేళ సమాన ఓట్లు వస్తే చైర్ పర్సన్ లేదా వారి స్థానంలో సమావేశం నిర్వహిస్తున్న సమావేశ అధ్యక్షులు రెండో ఓటు వేసే అవకాశం ఉంటుంది..

**5. చైర్ పర్సన్ లేదా సభ్యుల రాజీనామా (Resignation of Chairperson and Members)**

(1) చైర్ పర్సన్ తన పదవికి రాజీనామా చేసేటప్పుడు తన స్వహస్తాలతో లేఖ వ్రాసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. అయితే వేరే వారిని కేంద్ర ప్రభుత్వం ఆ స్థానంలో నియమించే వరకు ఆ పదవిలో కొనసాగాలి.

(2) పాలకవర్గంలోని సభ్యులు రాజీనామా చేయాలంటే స్వ హస్తాలతో లేఖ వ్రాసి చైర్ పర్సన్ కు అందజేయాలి.

6. అనర్హత ( **Disqualifications -No person shall be a Member if he -**)

(a) మానసికంగా సరిగా లేనప్పుడు లేదా ఏదైనా కోర్టు నిర్ణయించినప్పుడు లేదా

(b) కేంద్ర ప్రభుత్వం దృష్టిలో నైతికంగా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడినప్పుడు లేదా

(c) ఎప్పుడయినా అప్పులు తీర్చలేక దివాలా తీసినప్పుడు

7. సభ్యులు పదవి కోల్పోవుట (**Vacation of office by Member -If a member** )

(a) సెక్షన్ 6 ప్రకారం ఏదైనా అంశంలో అనర్హత పొందిన వారైన సందర్భాలలో లేదా

(b) ఎలాంటి సమాచారం లేకుండా వరుసగా మూడు పాలక వర్గ సమావేశాలకు గైర్హజరు అయినచో

(c) సెక్షన్ 5 ను అనుసరించి రాజీనామా సమర్పించినప్పుడు

8. ముఖ్య కార్య నిర్వహణాధికారి మరియు ట్రస్టు సిబ్బంది (**Chief Executive Officer and Staff of Trust-**)

(1) కేంద్ర ప్రభుత్వం ముఖ్య కార్య నిర్వహణాధికారిని నియమిస్తుంది. పాలకవర్గం సూచనలమేరకు ఆయన తన అధికారాలను వినియోగించి విధులు నిర్వర్తిస్తారు. వీరి అధికారాలను పాలకవర్గం నిర్ణయిస్తుంది లేదా చైర్ పర్సన్ వీరికి అధికారాలను బదలాయిస్తారు.

(2) ట్రస్టు ఉద్దేశాల మేరకు కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పాలకవర్గం కేంద్ర ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతితో ఇతర అధికారులను మరియు ఉద్యోగులను నియమిస్తుంది.

(3) ముఖ్య కార్యనిర్వహణాధికారికి, మరియు ఇతర అధికారులకు, సిబ్బందికి జీతభత్యాల నియమ నిబంధనలు , సర్వీసు నియమాలు ట్రస్టు నిబంధనల మేరకు నిర్ణయిస్తారు.

9. పాలకవర్గంలో ఖాళీలు ( **Vacancies in Board not to invalidate acts, etc.**)

ఏదైనా ఖాళీ ఏర్పడి పక్షంలో పాలకవర్గాన్ని ఎవరూ ప్రశ్నించే వీలులేదు. అలాగే ఎలాంటి నిబంధనలలో లోపాలు ఉన్నా దానిపై ఎలాంటి చట్టం లేదు.

## అధ్యాయము **III**

## ట్రస్టు ఉద్దేశ్యాలు (**OBJECTS OF THE TRUST**)

ట్రస్టు ఉద్దేశాలు ఈ క్రింది విధంగా ఉంటుంది -

(a) వికలాంగత్వంతో ఉన్న వారి అభివృద్ధి మరియు సాధికారత కోసం పనిచేస్తుంది. వారు స్వేచ్ఛగా మరియు వారు నివసించే సమాజానికి వీలైనంత మరియు సాధ్యమయినంత దగ్గరగా జీవించేందుకు కృషిచేస్తుంది.

(b) అంగ వైకల్యం కలవారు వారి స్వంత కుటుంబాలతోనే కలసి జీవించేందుకు అవసరమైన వసతి సౌకర్యాలను అందించి వారికి సహాయం చేస్తుంది.

(c) వికలాంగులకు చెందిన కుటుంబాలు సమస్యలలో ఉన్నప్పుడు వారికి అవసరమైన సేవలు అందించేందుకు సంస్థలు నమోదుకు సహాయపడటం..

(d) కుటుంబ సహాయం లేని అంగ వైకల్యం కలవారికి వారి సమస్యలు పరిష్కరించుకోవడంలో సహాయం చేయడం.

(e) వికలాంగులకు చెందిన కుటుంబంలోని తల్లి దండ్రులు, సంరక్షకులు మృతి చెందిన సందర్భరాలలో వారి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవడం.

(f) పై సందర్భాలలో వారి సంరక్షణ నిమిత్తం నియమించే సంరక్షకులు మరియు ట్రస్టీల నియామకపు పద్ధతిని రూపొందించడం.

(g) వికలాంగుల హక్కుల పరిరక్షణ మరియు సమాన అవకాశములు కల్పనకు సహకరించి వారు పూర్తి భాగస్వామ్యంతో సమాజ కార్యక్రమాలలో పాలు పంచుకునేట్టు చేయడం. మరియు

(h) పై ఉద్దేశాలను అనుసరించి తగిన విధంగా ఇతర ఏదైనా కార్యక్రమాలు చేపట్టడం

## అధ్యాయము IV

## పాలక వర్గం అధికారములు మరియు విధులు

## (POWERS AND DUTIES OF THE BOARD)

10. (1) పాలక వర్గం విధులు

(a) కేంద్ర ప్రభుత్వం ఒకేసారి అందించే నిధులు ఒక వంద కోట్లను మూలధనంగా భావించి దానిపై వచ్చే ఆదాయాన్ని వికలాంగులకు సరైన జీవన విధానాన్ని మెరుగు పరుచుటకు వినియోగించాలి.

(b) సాధారణంగా వికలాంగులకు ఉపయోగపడే మరియు వినియోగించే చరాస్తులకోసం ఎవరేని వ్యక్తులు ఇచ్చే బడ్జెట్ ప్రతిపాదనలను స్వీకరించి ట్రస్టు ఉద్దేశాల మేరకు వాటిని

అందివ్వడానికి కృషి చేయడం.

అయితే పాలకవర్గం అవసరమైన మేరకు ప్రతిపాదనలో పొందు పరిచన లబ్దిదారుల జీవన విధానం మెరుగుదల కొరకు సరైన ఏర్పాట్లు చేయవలసి ఉంది. న్యాయపరంగా లబ్దిదారులకు అందవలసిన పరికరములు ఆయా అవసరాలకు మరియు నమోదయిన వారికే అందేలా చర్యలు గైకొనాలి.

పాలకవర్గం విరాళాలను లబ్ధిదారులు పూర్తిగా సద్వినియోగం చేశారా లేదా అనేది పరిశీలించి వికలాంగుల పేర్లతో కూడిన వివరములు అంటే ఎవరెవరికి ఎలాంటి లబ్ది అందిందో వివరాలు సేకరించాలి.

(c) కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి ఆర్థిక సంవత్సరం అందే మొత్తాలను నమోదయిన సంస్థలకు అనుమతి పొందిన కార్యక్రమాలు చేయడానికి గాను ఆర్థిక సహాయంగా అందించాలి.

(2)ఉప సెక్షన్ (1) మేరకు "అనుమతి పొందిన కార్యక్రమాలు"(approved programme)అంటే

(a) సమాజంలో వికలాంగులు స్వతంత్రంగా జీవించుటకు దోహదపడే ఏ కార్యక్రమాలయినా..

(i)సమాజంలో ఓ మంచి వాతావరణం కల్పించే విధమైన

(ii) వికలాంగులకు చెందిన వారి కుటుంబ సభ్యులకు అవసరమైన శిక్షణ మరియు సలహాలు అందించడం ,

(iii) వయోజనా విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయడం , వ్యక్తిగత మరియు బృంద గృహాలు నిర్మించి ఇవ్వడం

(b) వికలాంగుల ఉద్దేశించిన ఏ పథకాలైనా సరైన కాలవ్యవధిలో వారిని, వారి కుటుంబ సభ్యులను సంరక్షించే విధంగా లేదా పగటి పూట వికలాంగులకు సేవలు అందించే విధంగా చూసుకోవడం.

(c) పూర్తిగా అక్కడే ఉండగలిగి వసతి గృహాలు మరియు నివాస గృహాలు వికలాంగులకు ఏర్పాటు చేయడం.

(d)అంగవైకల్యంతో ఉన్న వారితో స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి పరిచి వారి హక్కులను వారి తెలుసుకునే విధంగా చేయడం.

(e) స్థానికంగా కమిటీలు ఏర్పాటు చేసి వికలాంగులకు విరాళం లేదా భృతి అందించేందుకు గాను సంరక్షకులను ఎంపిక చేయడం ;మరియు

(f) ట్రస్టు ఉద్దేశాలకు అనుగుణంగా ఉన్నటువంటి ఇతర ఏదైనా కార్యక్రమాలు చేపట్టడం

(3)నిధులు కేటాయిస్తున్నప్పుడు ఉప సెక్షన్ (2) లోని క్లాజు (c) ప్రకారం వికలాంగులైన మహిళలకు లేదా తీవ్రమైన అంగవైకల్యం కలిగిన వారికి లేదా వికలాంగులలోనే వృద్ధులైన వారికి ప్రాధాన్యత ఇవ్వాలి.

వివరణ – ఈ ఉప సెక్షన్ ఎందుకనే విషయంపై వివరణ తెలుపుట

(a) "తీవ్రమైన అంగవైకల్యం కలవారు" అనే సమానార్థం సెక్షన్ 56 లోని ఉప సెక్షన్ (4 వికలాంగుల (సమాన అవకాసాలు , హక్కుల సంరక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం) చట్టం 1995 (1 of 1996) ప్రకారం నిర్వచించడమైనది;

(b) "వృద్ధ పౌరులు" (senior citizen) అనగా 65 సంవత్సరాల వయస్సుపైబడిన వారు

## అధ్యాయము V

11. నమోదు పద్ధతి ( **PROCEDURE FOR REGISTRATION**)

(1) వికలాంగుల సంక్షేమం కోసం ప్రధాన ఉద్దేశంగా పనిచేసే ఏదైనా వికలాంగుల సంఘం లేదా వారి తల్లిదండ్రుల సంఘాలు లేదా స్వచ్ఛంద సంస్థలు వారి సంస్థలు నమోదు కోసం పాలక వర్గం (Board) కు దరఖాస్తు చేసుకోవాలి.

(2) నమోదుకోసం చేసే దరఖాస్తు నమూనా మరియు పద్ధతి తో పాటు ఎక్కడ నమోదు చేసుకోవాలి అనేది పాలకవర్గం తెలుపుతుంది. నిబంధనలు రూపొందించిన వివరములు మరియు దానికి సంబంధించిన పేపర్లను , రుసుం వివరములను అందులోనే పొందుపరచాలి.

(3) నమోదు కోసం అందిన దరఖాస్తులను పాలకవర్గం సరైన విచారణ చేపడుతుంది, ఆ దరఖాస్తు లోని నిజాయితీ మరియు సక్రమమైనదేనా పరిశీలించిన పిదప ఇంకా ఏదైనా వివరాలు కావాలంటే కోరవచ్చు.

(4) వచ్చిన దరఖాస్తు లను పరిశీలించిన పాలకవర్గం నమోదును మంజూరు చేయవచ్చు లేదా ఆ దరఖాస్తును తిరస్కరించవచ్చు. అయితే అట్టి కారణాలను వ్రాతపూర్వకంగా నమోదు చేయాలి.

ఒకవేళ తిరస్కరించబడిన దరఖాస్తుకు చెందిన వారు తమ దరఖాస్తులో పాలకవర్గం పేర్కొన్న

తప్పులను లేదా లోపాలను సరిచేసుకొన్న తరువాత తిరిగి కొత్తగా దరఖాస్తు చేయవచ్చును.

## అధ్యాయము VI

## స్థానిక స్థాయి సంఘం (LOCAL LEVEL COMMITTEE)

12. స్థానిక స్థాయీ సంఘం ఏర్పాటు

(1) పాలకవర్గం స్థానిక స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. కాలనుగుణంగా మార్పు ఉండే విధంగా ఏ ప్రాంతమేదనేది సంఘానికి ప్రత్యేకంగా నిర్ణయిస్తుంది.

(2) ఒక స్థానిక స్థాయి సంఘం లో వీరందరూ సభ్యులుగా ఉంటారు.

(a) జిల్లామేజిస్ట్రేట్ లేదా జిల్లాలోని జిల్లా కమీషనర్ స్థాయికి తగ్గని రాష్ట్ర, కేంద్రంలో పనిచేస్తున్న సివిల్ సర్వీసు అధికారి

(b) నమోదు అయిన సంస్థల నుండి ప్రతినిధి మరియు

(c) సెక్షన్ 2 లోని క్లాజ్ (f) వికలాంగుల (సమాన అవకాసాలు , హక్కుల సంరక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం) చట్టం 1995 (1 of 1996) ప్రకారం నిర్వచించిన వికలాంగులు

(3) ఒక స్థానిక స్థాయి సంఘం ఏర్పాటైన తేది నుండి మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. లేదా పాలక వర్గం తిరిగి కొత్త సంఘాన్ని నియమించే వరకు కొనసాగుతుంది.

(4) ఒక స్థానిక స్థాయి సంఘం కనీసం మూడు నెలలుక ఒకసారి సమావేశ మవ్వాలి. లేదా మూడు నెలల కాల విరామం తప్పని సరి.

14. సంరక్షకుల నియామకం (**Appointment of guardianship**)

(1) వికలాంగులకు సంరక్షకులుగా నియామకం కొరకు వారి ఇష్టానుసారం వికలాంగులకు చెందిన వారి తల్లి దండ్రులలో ఒకరు లేదా అతని బంధువులు స్థానిక స్థాయి సంఘానికి సంరక్షకులుగా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది.

(2) వికలాంగుల తరపున సంరక్షకులుగా నియమితులవడానికి గాను నిర్ధేషిత నమూనా దరఖాస్తులో నమోదు అయిన సంస్థలు కూడా స్థానిక స్థాయి సంఘానికి దరఖాస్తు చేసుకోవాలి.

అయితే అలాంటి దరఖాస్తును స్థానిక స్థాయి సంఘం ప్రోత్సహించరాదు. ఒకవేళ వికలాంగుల తరపున సంరక్షకుడిగా ఉన్న వారు కూడా అనుమతి తీసుకున్న పక్షంలో తప్పస్తే

(3) వికలాంగుల సంరక్షకుల నియమించేటప్పుడు స్థానిక స్థాయి సంఘం ఈ క్రింది విషయాలు పరిగణలోనికి తీసుకోవాలి.

- సంబంధిత వికలాంగునకు సంరక్షకుడు అవసరమా కాదా
- వికలాంగుల ఏ అవసరాల కోసం సంరక్షకుడు కావాలనేది

(4) స్థానిక స్థాయి సంఘం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిశీలించి ఉప సెక్షన్ (1) మరియు (2) లను అనుసరించి నిబంధనల మేరకు నిర్ణయం తీసుకుంటుంది.

అయినప్పటికి ఏ ఏ విధులు సంరక్షకుడు తీర్చగలడనేది సంరక్షకుడిగా నియమించేందుకు సిఫార్సు చేసేటప్పుడు స్థానిక స్థాయి సంఘం వివరించాలి.

(5) నిబంధనల్లో పేర్కొన్న విరామాల అనంతరం తాను స్వీకరించిన దరఖాస్తులను వివరాలను, దానిపై తీసుకున్న నిర్ణయాలను పాలక వర్గానికి అందజేయాలి .

15. సంరక్షకుడి విధులు (**Duties of Guardian**)

ఈ అధ్యాయంలో తెలిపినట్టు సంరక్షకుడిగా నియమితులైన ప్రతి వ్యక్తి ఎక్కడ అవసరమైతే అక్కడ వికలాంగత్వంతో ఉన్న వారిని జాగ్రత్తగా చూసుకోవడం మరియు వారి ఆస్తులు లేదా వారి వికలాంగ వ్యక్తి నిర్వహణ భాద్యతలు తీసుకోవాలి.

16. సంరక్షకుడు అందివ్వవలసిన వివరములు మరియు వార్షిక లెక్కలు
(**Guardian to furnish inventory and annual accounts** )

(1)సెక్షన్ 14 ప్రకారం సంరక్షకుడిగా నియమితులైన వారు ఆరు నెలలలోపు సంబంధిత అధికారికి తన నియామకం గురించి, తనకు గల అధికారాలను తెలుపాలి. వికలాంగులకు చెందిన స్థిర , ఇతర లెక్కలు తనకు వికలాంగుల తరపున అందిన వివరములు మరియు బకాయిలు, మిగిలివున్న అప్పులు మరియు ఆస్తులు ఒక పట్టిక రూపంలో అందజేయాలి.

(2)ప్రతి సంరక్షకుడు మూడునెలలలోపు తన ఆధీనంలోని ఆస్తుల వివరముల లెక్కలు వివరాలను ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు అందజేయాలి. తీసుకున్న మొత్తాలు , ఇచ్చిన మొత్తాలు ఎంత ఇంకా ఎంత మిగిలి ఉన్నదో వివరాలు వికలాంగుల తరపున

అందజేయాలి.

17. సంరక్షకుడి తొలగింపు (**Removal of Guardian**)

(1) ఎప్పుడయితే తల్లిదండ్రులలో ఒకరు లేదా వికలాంగత్వంతో ఉన్న వారి బంధువులు లేదా నమోదయిన సంస్థలు సంరక్షణ భాద్యతలలో ఉంటే..

(a) వికలాంగులను నిర్లక్ష్యం చేయడం మరియు హింసిస్తుంటే లేదా

(b) ఆస్తులను నిర్లక్ష్యం చేయడం, దుర్వినియోగం చేయడం లాంటి వాటిలో సంరక్షకుడిని తొలగించాలని నిర్ణీత పద్ధతి ప్రకారం సంఘానికి దరఖాస్తు చేసుకుంటే అట్టి వారిని సంరక్షక భాధ్యతలనుండి తొలగించడం జరుగుతుంది.

(2) సంరక్షకుడిని తొలగించాలని వచ్చిన దరఖాస్తును సంఘం పరిశీలించి తాను వారిని తొలగించడానకి సరైన కారణాలు ఉన్నట్టు భావించినట్టయితే అట్టి విషయాలను వ్రాత పూర్వకంగా నమోదు చేయాలి. అలాంటి సంరక్షకుడిని తొలగించి వారి స్థానంలో కొత్త సంరక్షకుడిని నియమించడం జరుగుతుంది. లేదా సంరక్షకుడు తగిన వారు దొరకక పోతే వికలాంగుల సంరక్షణ నిమిత్తం ఇతర ఏర్పాట్లు చేయవచ్చు.

(3) ఉప సెక్షన్ (2) మేరకు తొలగింపబడిన ఎవరయినా సంరక్షకుడు ఇంతకాలం అతని ఆధీనంలోని వికలాంగునికి చెందినఆస్తులను ఇతర బాధ్యతలను కొత్తగా సంరక్షకుడిగా నియమితులయిన వారికి అప్పజెప్పాలి. మరియు నగదు లావాదేవీలు తాను తీసుకున్నది.తాను చెల్లించినది వివరాలు కూడా అంద జేయాలి.

వివరణ - ఈ అధ్యాయము కొరకు బంధువు అన్న భావన వికలాంగునికి చెందిన రక్త సంభంధం ఉన్న వారు, పెళ్ళి లేక దత్తత ద్వారా కాని ఎవరైనా వ్యక్తి

## అధ్యాయము **VII**

## జవాబుదారీతనం మరియు పర్యవేక్షణ (**ACCOUNTABILITY AND MONITORING**)

18. జవాబుదారీతనం (**Accountability**)

(1) పాలకవర్గం కు సంబంధించిన పుస్తకాలు మరియు పత్రాలు నమోదు అయిన సంస్థలు ఎప్పుడయినా తనిఖీ చేసుకోవాలంటే అందుబాటులో ఉండాలి.

(2) ఏదేనీ నమోదు అయిన సంస్థ పాలక వర్గం కు నిర్వహిస్తున్న పుస్తకాల మరియు

పత్రాల నకలు కాపీ కావాలంటే వ్రాత పూర్వక దరఖాస్తు చేసుకోవాలి.

(3) అదే విధంగా నమోదయిన సంస్థలకు అవసరమైన పుస్తకాలు మరియు పత్రాలు అందే విధంగా పాలకవర్గం నిబంధనలను రూపొందించవలసి ఉంటుంది.

19. పర్యవేక్షణ (**Monitoring**)

పాలక వర్గం తన నుండి నిధులను కోరుతున్న నమోదయిన సంస్థలకు సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు గాను నియమ నిబంధనలను తయారు చేస్తుంది. ఈ రకమైన నిబంధనలు పర్యవేక్షణ మరియు మూల్యాంకన పక్రియలో భాగంగా ట్రస్టు నుండి నిధులు పొందిన నమోదు అయిన సంస్థల కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు మార్గదర్శకాలుగా ఉంటాయి.

20. వార్షిక సర్వసభ్య సమావేశం (**Annual General Meeting**)

(1) పాలకవర్గం ప్రతి సంవత్సరం వార్షిక సర్వ సభ్య సమావేశం నమోదయిన సంస్థలతో నిర్వహించాలి. ఒక సర్వసభ్య సమావేశం తరువాత కనీసం 6 నెలలకు మించకుండా వ్యవధి కలిగిన కాల పరిమితితో ఇంకో సమావేశం జరుపాలి.

(2)నిబంధనల మేరకు కొద్దిరోజులకు ముందుగానే వార్షిక సర్వ సభ్య సమావేశానికి పంపే నోటీసుతో పాటు ఆ సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లెక్కల పట్టికలు, కార్యక్రమాల వివరాలు పాలక వర్గం ప్రతి నమోదయిన సంస్థకు పంపాలి.

(3) ఈ సమావేశాలలో అధమపక్షంలో హాజరు కావలసిన (quorum) నమోదు సంస్థల తరుపున సభ్యుల సంఖ్య నిబంధనలలో పేర్కొన్న విధంగా ఉంటుంది.

## అధ్యాయం **VIII**

## ఆర్థికం, లెక్కలు, మరియు లెక్కల తనిఖీ (**FINANCE, ACCOUNTS AND AUDIT**)

**21. కేంద్ర ప్రభుత్వం ఇచ్చు గ్రాంటు నిధులు (Grants by the Central Government)**

పార్లమెంటు చట్టాలను అనుసరించి ఒకసారే అందే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక వంద కోట్ల రూపాయలు మూలధనంగా అందజేస్తుంది. దానిపై వచ్చే ఆదాయం ట్రస్టు ఉద్దేశాలకు అనుగుణంగా ఉన్న కార్యక్రమాలు చేపట్టడానికి వినియోగించాలి.

22. నిధి (**Fund**)

(1) జాతీయ బుద్ధిమాంద్యత, మానసిక, బహుళ వికలాంగుల సంక్షేమ ట్రస్టు పేరుతో ఓ నిధిని ఏర్పాటు చేయాలి. ఈ క్రింది విధంగా వచ్చిన నిధులను పై ఆ ఖాతాకు జమ చేయాలి.

(a) కేంద్ర ప్రభుత్వం ద్వారా తీసుకున్న అన్నిరకాల డబ్బును;

(b)ట్రస్టుకు వచ్చే వివిధ రకాల గ్రాంటులు, విరాళాలు, బహుమతులు, లాభదాయకమైనవి, న్యాయపరంగా అందేవి మరియు బదిలీలు చేసేవి మొదలగునవి

(c) ఇంకా ఏదైనా మార్గం నుండి అయినా లేక ఏదైనా పద్ధతి ద్వారా ట్రస్టుకు వచ్చే సొమ్ము

(2) కేంద్ర ప్రభుత్వం అనుమతి మేరకు పాలక వర్గం నిధులకు సంబంధించిన అన్నింటిని సంబంధింత బ్యాంకు ఖాతాలో జమచేయడం , సరైన పెట్టుబడిలో పెట్టడం చేయాలి,

(3) ట్రస్టు నిధులను సెక్షన్ 10 లేదా చెప్పబడిన అంశానికి సంబంధించి తన పరిపాలనా పరమైన , సమావేశ ఖర్చులకు మరియు ఇతర ఖర్చులకు మరియు తన అధికారాల వినియోగించి తన విధులను నిర్వర్తించుటకు అయ్యే ఖర్చులను వినియోగించుకోవచ్చు.

23. బడ్జెట్ (**Budget** ) ప్రతి నిర్ధేషించిన ఆర్థిక సంవత్సరానికి పాలకవర్గం వచ్చే ఆర్థిక సంవత్సరానికి ట్రస్టుకు అయ్యే అంచనా ఆదాయ,వ్య.యాల వివరములు అందజేయాలి. ట్రస్టు అదే వివరాలను కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలి.

24. లెక్కలు మరియు లెక్కల తనిఖీ (**Accounts and Audit**)

(1) పాలకవర్గం సరైన లెక్కల నిర్వహణ చేపట్టాలంటే సంబంధిత లెక్కల నమోదు పుస్తకాలను సక్రమముగా నిర్వహించాలి మరియు ట్రస్టు వార్షిక ఆర్థిక పట్టికలను తయారు చేయాలి. భారత సాధారణ లెక్కల తనిఖీ నియంత్రణాధికారి ( Comptroller and Auditor-General of India) ఇచ్చిన సూచనల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నిర్ధేషించిన నమూనాలోనే అందులో ఆదాయ.వ్యయాల వివరములు పొందు పరచాలి.

(2) ట్రస్టు లెక్కలను భారత సాధారణ లెక్కల తనిఖీ నియంత్రణాధికారి ( Comptroller and Auditor-General ofIndia) తనిఖీ చేస్తారు. ఎంతకాలానికి ఒకసారి తనిఖీ చేయాలనేది వారు నిర్ణయిస్తారు. ఈ తనిఖీకి అయ్యే వ్యయాన్నిపాలకవర్గం భారత సాధారణ లెక్కల తనిఖీ నియంత్రణాధికారి కు చెల్లించాలి.

(3) ట్రస్టు లెక్కలు తనిఖీకి భారత సాధారణ లెక్కల తనిఖీ నియంత్రణాధికారి మరియు అతని తరపున నియమితులయ్యే ఏ అధికారైనా అదే అధికారాలు, వసతి సౌకర్యాలు కలిగి ఉంటారు. వీరు సాధారణంగా కేంద్ర ప్రభుత్వం లెక్కలు తనిఖీ ఎలా చేస్తారో అదే విధంగా తనిఖీలు నిర్వర్తిస్తారు.

ట్రస్టుకు సంబంధించిన ఏ కార్యాలయంలోనైనా వారు తనిఖీ సమయంలో వారు లెక్కల పుస్తకాలను, ఓచర్లను మరియు ఇతర పత్రాలను తనిఖీ చేసే అధికారం ఉంది.

(4) ట్రస్టు లెక్కలు తనిఖీకి భారత సాధారణ లెక్కల తనిఖీ నియంత్రణాధికారి లేదా అతని తరపన నియమితులయ్యే ఏ అధికారైనా ఆడిట్ నివేదిక రూపంలో ధృవీకరించవలసి ఉంటుంది. ఈ నివేదికను ఏడాదికి ఒకసారి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. కేంద్ర ప్రభుత్వం ఇదే నివేదికను పార్లమెంటు ముందు పెడుతుంది.

25.వార్షిక నివేదిక (**Annual Report** )

నిర్ధేషించిన కాలానికి అనుగుణంగా ప్రతి సంవత్సరం వార్షిక నివేదికను పాలకవర్గం తయారు చేయాలి. ఈ నివేదికలో గత సంవత్సర కాలంలో జరిగిన కార్యక్రమాలపూర్తి వివరములు, లెక్కలు వివరములు ఉండాలి. వీటి కాపీలను కేంద్ర ప్రభుత్వానికి పంపితే కేంద్ర ప్రభుత్వం దీనిని పార్లమెంటు ముందు ఉంచుతుంది.

26. ఆదేశాలను ధృవపరుచు లేదా రూఢీ చేయు (**Authentication of orders etc.**)

పాలకవర్గం తీసుకున్న అన్ని రకాల నిర్ణయాలను మరియు ట్రస్టు పేరుతో విడుదల చేసిన అన్ని రకాల ప్రకటనలలో చైర్ పర్సన్ సంతకంతోనే ధృవపరుచుకోవాలి. ముఖ్య కార్యనిర్వహణాధికారి లేదా ఏ ఇతర అధికారిని చైర్ పర్సన్ తన తరుపున నియమించవచ్చు.

27. నివేదికలు మరియు సమాచారం (**Returns and Information**)

పాలక వర్గం కేంద్ర ప్రభుత్వానికి కాలానుగుణంగా అవసరమైన నివేదికలు , రిటర్నులు , మరియు ఇతర సమాచారం అందిస్తూ ఉండాలి.

## అధ్యాయము **IX**

## వివిధ రకాల అంశాలు (**MISCELLANEOUS**)

**28.** ఆజ్ఞలు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారములు (**Power of Central Government to issue directions** )

(1) ఈ చట్టంలో ఎలాంటి పక్షపాతం లేకుండా పాలకవర్గం తనకు కల్పించిన విధులు, అధికారాలను వినియోగించాలి. విధానాల గురించి ప్రశ్నించడమే కాకుండా మరియు తగిన విధంగా కేంద్ర ప్రభుత్వం వ్రాత పూర్వకంగా ఎప్పటికప్పుడు మార్గనిర్ధేశం చేస్తుంది. ఈ సూచనలను తప్పనిసరిగా పాలక వర్గం అనుసరించవలసి ఉంటుంది.

అయినప్పటికీ వీలయినంత వరకు పాలకవర్గం ఆచరణాత్మకంగా ఆలోచించాలి. దీనికోసం పాలక

వర్గం ఏ సూచనపైనా తన అభిప్రాయాలు వెలిబుచ్చే అవకాశాన్ని ఈ క్రింది ఉప సెక్షన్ లో ఇవ్వడం జరిగింది.

(2) ఒక విధానం గురించి కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించగలదు . అయితే అంది తీసుకునే ఏ నిర్ణయమైనా అదే తుది నిర్ణయం కాదు.

29. పాలకవర్గాన్ని రద్దు పరిచే కేంద్రప్రభుత్వ అధికారం (**Power of Central Government to supersede Board** )

(1) ఒక నమోదయిన సంస్థ నుండి కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు అందిన పిదప లేదా పాలకవర్గం తన విధుల నిర్వహణ చేయలేని స్థితిలో ఉన్నదని లేదా వరుసగా పాలకవర్గం తన విధుల నిర్వహణలో విఫలమైనదని ,పురోగతి లేదని కేంద్రప్రభుత్వం నమ్మినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎందుకు పాలక వర్గాన్ని తొలగించకూడదో వివరణ ఇవ్వాలని తాఖీదు ఇస్తుంది:

అయినప్పటికీ పాలకవర్గాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే తొలగించకుండా, ఎందుకు పాలకవర్గాన్ని రద్దు పరచరాదో తెలుపాలని ఇచ్చిన తాఖీదుకు తగిన సమాధానం వ్రాత పూర్వకంగా ఇవ్వడం కోసం అవకాశంగా తగిన సమయం కల్పిస్తుంది.

(2) కేంద్ర ప్రభుత్వం తగిన కారణాలు తెలుపుతూ అధికార పూర్వక ప్రకటన వెలువరించి పాలక వర్గాన్ని ఆరు నెలలకు మించకుండా రద్దు పరచవచ్చు.

ఒకవేళ ఆరు నెలలకాలం అయిపోయినప్పుడు కేంద్రప్రభుత్వం సెక్షన్ 3 ప్రకారం కొత్తగా పాలకవర్గాన్ని ఏర్పాటు చేయవచ్చు.

(3) ఉప సెక్షన్ ప్రకారం వెలువరించే ప్రకటన ఈక్రింది అంశాలు కలిగి ఉంటుంది.

(a) పాలక వర్గంలోని అందరు సభ్యులు , వారి పదవీ కాలం ముగిసి పోకున్నా కూడా రద్దు పరచు తేది నుండి వారు కూడా తమ పదవీ నుండి తప్పుకోవాలి.

(b) ఈ చట్టం ప్రకారం ట్రస్టు తరపున చెలాయించిన అధికారం లేదా విధులను రద్దు పరుచు సమయంలో వారి స్థానంలో కేంద్ర ప్రభుత్వం నియమించే వ్యక్తి లేదా వ్యక్తులు నిర్వర్తిస్తారు.

(4) తాత్కాలికంగా రద్దు పరుచిన సమయం ముగిసే సమయాన్ని సెక్షన్ (2) ఇచ్చిన ప్రకారం ప్రకటనలో పొందు పరచాలి.

(a) రద్దు పరుచు కాలం కొనసాగించాలనుకుంటే అవసరమైతే ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చు. అయితే మొత్తం రద్దు పరుచుకాలం ఆరునెలలకు మించి ఉండరాదు; లేదా

(b)సెక్షన్ 3 (43 of 1961) ప్రకారం పాలకవర్గమును తిరిగి ఏర్పాటు చేయవచ్చు.

30. ఆదాయ పన్నుల నుండి మినహాయింపు (**Exemption from Tax on Income**)

1961 ఆదాయపు పన్ను చట్టం మేరకు , లేదా ఏ ఇతర ఆదాయం పైన పన్ను విధించు చట్టానికి అంటే ట్రస్టుకు వచ్చిన లాభాలు లేదా ఆదాయాలకు ట్రస్టుకు ఆదాయ పన్నుమినహాయింపు ఉంటుంది.

31. మంచి విశ్వాసం తో రక్షణ

విధుల నిర్వహణలో జరిగి నష్టాలు జరిగినా అవి ఒక మంచి ఉద్దేశంతో (15 of 1860}.చేస్తున్న పని కావడంతో దానిపై కేంద్ర ప్రభుత్వానికి లేదా ట్రస్టు లేదా పాలకవర్గం లేదా ట్రస్టులో పనిచేస్తున్న ముఖ్య కార్యనిర్వహణాధికారి లేదా వారి సిబ్బంది పై కోర్టులో కేసు వేయడానికి అవకాశం లేదు.

**వివరణ** ఈ సెక్షన్ లో భారత పీనల్ కోడ్ ప్రకారం (45 of 1860} మంచి విశ్వాసం ("good faith") అన్న పదానికి అదే అర్థంతో తీసుకోవడం జరిగింది.

32. ప్రజా సేవకులుగా చైర్ పర్సన్, సభ్యులు మరియు ట్రస్టు అధికారులు

ఇండియన్ర పీనల్ కోడ్ సెక్షన్ 21 లోని ప్రజా సేవకుడు అన్న దాని ప్రకారం అదే అర్థంతో ట్రస్టులో పనిచేస్తున్న అందరి సభ్యులు, ముఖ్య కార్యనిర్వహణాధికారి మరియు ఇతర అధికారులు , ఉద్యోగులు ప్రజా సేవకులుగానే భావించబడుతుంది.

33. అధికారం బదిలీ చేయు (**Delegation**)

పాలకవర్గం సాధారణంగా లేక ప్రత్యేకంగా వ్రాత పూర్వకంగా తన అధికారాలను నిబంధనలకు , పరిమితులకు లోబడి వేరొకరికి బదిలీ చేయవచ్చు. ట్రస్టులోని చైర్ పర్సన్ లేదా ఎవరైనా సభ్యులు లేదా ఎవరైనా అధికారి ఎవరికైనా . అయితే ఆదేశాలలో వివరంగా పొందు పరచాలి,

34.నియమాలు రూపొందించు అధికారం (**Power to make rules)**

(1) ఈ చట్టంలోని అంశాలు అమలు పరుచుటకు కేంద్ర ప్రభుత్వం తన అధికారిక ప్రకటనలో నియమాలను తయారు అధికారం గురించి పేర్కొంటుంది.

(2) ముఖ్యంగా ఎలాంటి పక్షపాతం లేకుండా సాధారణ అధికారములను నిబంధనల మేరకు ఈ

క్రింది అన్ని విషయాలలో అందజేస్తుంది. వాటి పేర్ల వివరములు:-

(a) నిబంధనల మేరకు నమోదయిన సంస్థల ప్రతినిధులు ఉప సెక్షన్ (4)లోని క్లాజ్ (b) ప్రకారం ఎన్నిక కావాలి.

(b) సెక్షన్ (4) లోని ఉప సెక్షన్ ప్రకారం చైర్పర్సన్ మరియు సభ్యుల సర్వీసు నిబంధనలు వర్తిస్తాయి;

(c)పాలక వర్గ సమావేశాలు సెక్షన్ 4 లోని ఉప సెక్షన్ (6) ప్రకారం లో తెలిపిన పద్ధతిని అనుసరించి నియమాల మేరకు జరగాలి.

(d) ముఖ్య కార్యనిర్వహణాధికారి విధులు మరియు అధికారములు సెక్షన్ 8 లోని ఉప సెక్షన్ (1) ని అనుసరించి ఉంటుంది.

(e) వికలాంగుల సంరక్షకుడిగా ఏదైనా నమోదైన సంస్థ సెక్షన్ 14 ప్రకారం ఉప సెక్షన్ (2) మేరకు దరఖాస్తు చేయాలి

(f) సంరక్షకుడిని తొలగించాలంటే సెక్షన్ 17 ప్రకారం ఉన్న నిబంధనలను పాటించవలసి ఉంటుంది

(g) సెక్షన్ 23 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి వారు నిర్దేషించిన నమూనా పద్దతిలో కాలపరిమితిలోపు ట్రస్టు బడ్జెట్ ను పంపాలి

(h) సెక్షన్ 24 లోని ఉప సెక్షన్ (1) ప్రకారం వార్షిక లెక్కల పట్టికలను నిర్వహించాలి

(i) సెక్షన్ 25 ప్రకారం నిర్ధేషించిన నమూనాలో, కాలపరిమితి లోపుగా వార్షిక నివేదికను తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి.

(j) ఇంకా ఏదైనా విషయం అవసరమైతే అది అందించే ఏర్పాట్లు చేయాలి.

35. నియమావళి తయారు చేసే అధికారములు (**Power to make regulations** )

(1) పాలకవర్గం కేంద్రప్రభుత్వం నుండి ముందుగా పొందిన అనుమతి మేరకు ప్రకటన ఆధారంగా ఈ చట్టానికి అధికారయుతంగా నిబందనలు రూపొందించి దాని ప్రకారం సాధారణంగా చట్ట ప్రయోజనములను , కార్యక్రమాలను కొనసాగించుతుంది.

(2) ముఖ్యంగా ఎలాంటి పక్షపాతం లేకుండా సాధారణ అధికారములను నిబంధనల మేరకు ఈ క్రింది అన్ని విషయాలలో అందజేస్తుంది. వాటి పేర్ల వివరములు:-

(a) సెక్షన్ 3 లోని ఉప సెక్షన్ (5) ప్రకారం ఎవరైనా వ్యక్తి ట్రస్టుతో కలసి పనిచేసేందుకు వీలు పద్దతి దానికి గల సరైన కారణాలు ఉండాలి.

(b)సమావేశానికి సమయం మరియు స్థలము వివరాలు పాలకవర్గం సెక్షన్ 4 లోని ఉప

సెక్షన్ (6) మేరకు నిర్వర్తిస్తుంది.

(c) ముఖ్య కార్యదర్శి మరియు ఇతర అధికారుల ఉద్యోగ నియమ నిబంధనలు సెక్షన్ 8 లోని ఉప సెక్షన్ (3) మేరకు ఉంటాయి.

(d) నమోదుకోసం చేసే దరఖాస్తులను సెక్షన్ 12 లోని ఉప సెక్షన్ (2) మేరకు అదే విధంగా దరఖాస్తులోని వివరములు ఉప సెక్షన్ 19 లోని విధంగా పొందు పరచవలసి ఉంటుంది.

(e) సెక్షన్ 14 లోని ఉప  సెక్షన్ (4) ను అనుసరించి  సంరక్షకుడిగా దరఖాస్తు చేసేవారు స్థానిక స్థాయి సంఘానికి దరఖాస్తు చేసుకుంటే వారు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు.

(f)సెక్షన్ 14 లోనీ ఉప సెక్షన్ (5) ను అనుసరించి స్థానిక స్థాయి సంఘం దరఖాస్తులను పరిశీలించి ఆమోదం తెలిపే ఆదేశాలు ఇవ్వవచ్చు.

(g) సెక్షన్ 19 ను అనుసరించి నమోదైన సంస్థలకు నిధులు ఇచ్చే ముందు చేసే మూల్యాంకనం పద్ధతిని , మార్గ దర్శకాలను తయారు చేసి దాని మేరకు ఆయా నమోదైన సంస్థల కార్యక్రమాలను పర్యవేక్షించవలసి ఉంటుంది.

(h) సెక్షన్ 20 లోని ఉప సెక్షన్ (2) మరియు (3) లను అనుసరించి సర్వ సభ్యసమావేశమునకు ముందుగా నోటీసు ఇవ్వడం మరియు సమావేశపు కోరం తదితర వివరాలు ఉంటాయి. మరియు

(i) నిబంధనల మేరకు ఇంకా ఏదైనా విషయం అవసరమైతే అది అందించే ఏర్పాట్లు చేయాలి.

36. పార్లమెంటు ముందు పెట్టేందుకు నియమ నిబంధనలు (**Rules and Regulations to be laid before Parliament**)

ఈ చట్టంలో తయారైన ప్రతి నియమ నిబంధనలు అన్నీ తయారైన తర్వాత లేదా ముందుగా పార్లమెంటు ముందు పెట్టాలి. మొత్తం 30 రోజులుపార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు , నియమాలు ఒకటి రెండు తగ్గించి వరుస సెషన్ లతో  ఆమోదం తీసుకోవాలి. నియమ నిబంధనలలో మార్పులు,చేర్పులకు  పార్లమెంటులోని రెండు సభలు అంగీకారం తెలుప వచ్చు లేదా రెండు సభలు తిరస్కరించవచ్చు. ఆ పిమ్మటనే నియమ నిబంధనలలో మార్పులు,చేర్పులు లేదా మార్పులు లేకుండా అమలులోకి వస్తాయి లేదా రద్దయి పోతాయి.  అలాంటి సందర్భాలలో ఎలాంటి పక్షపాతం లేకుండా ఇంతకు  ముందున్న నియమ నిబంధల మేరకు చేపట్టవలసి ఉంటుంది.